
www.prajasakti.com

ప్రజాశక్తి

సోమవారం 20 ఫిబ్రవరి 2023

5



డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

'కుంగ్‌ఫూ' విజేతలకు అభినందన

ప్రజాశక్తి-మండపేట

న్యూ డ్రాగన్ చైనీస్ కుంగ్‌ఫూ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఫౌండర్, గ్రాండ్ మాస్టార్ పిట్టా రాజుబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కుంగ్‌ఫూ బెల్ట్ టెస్ట్‌ల్లో విజేతలు ప్రతిభను కనబరిచి ఆయా విభాగాల్లో బెల్ట్‌లను సొంతం చేసుకున్నారు. ఆదివారం స్థానిక మండపేట గోల్డ్ మార్కెట్ వద్ద ఏర్పాటు చేసిన అభినందన సభ ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా రాజుబాబు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలకు ఈ కుంగ్‌ఫూ నేర్పించే ప్రయత్నం చేయాలన్నారు. దీంతో పిల్లలకు మానసిక ఉల్లాసం, ఉత్సాహంతో పాటు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండటానికి ఎంతో దోహదపడుతుందన్నారు.



సాధించిన సర్టిఫికెట్లతో విజేతలు

అభివృద్ధికి దూరంగా తాటిపాక

- ఆదాయ వనరులు ఉన్నా.. ముందుకు సాగని పాలన
- పన్నుల వసూల్లో అలసత్వం
- వేతనాలు అందక.. సిబ్బంది ఇబ్బందులు
- సమస్యకు పరిష్కారం చూపని ఉన్నతాధికారులు

ప్రజాశక్తి-రాజోలు

అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందానా ఉంది తాటిపాక గ్రామం పరిస్థితి! చుట్టూ ఆదాయ వనరులు.. కానీ ఆదాయం అందదు! అభివృద్ధికి ఎన్నో మార్గాలు... కానీ వాటి వెంబడి ముళ్ల బాటలు! పన్నులు వసూలు కావు.. రాజకీయ పలుకుబడి ఉన్నా.. కొందరు పనులకు ఆటంకం కలిగించడం.. సర్పంచి మహిళ కావడంతో మరికొందరు చులకన చూపు చూడటం. ఆమె హయాంలో అభివృద్ధి కాకూడదు అనే ఇంకొందరి ఆలోచనలు..

రాజోలు, పి.గన్నవరం నియోజకవర్గాలకు ప్రధాన వాణిజ్య కేంద్రం రాజోలు మండలం తాటిపాక గ్రామం. ఇక్కడ రెండు నియోజకవర్గాల్లో ఉన్న ప్రజలకు తాటిపాక లో ఉన్న వ్యాపార, వాణిజ్య, విద్యా సంస్థలతో ముడిపడి ఉంటుంది. దీంతో నిత్యం వేల సంఖ్యలో ప్రజలు తాటిపాక లో వివిధ అవసరాల నిమిత్తం లావాదేవీలు నిర్వహిస్తారు. దీంతో తాటిపాక వార్షిక ఆదాయం సూమరు రూ.కోటి వరకు ఉంటుంది. ఆదాయ వనరులు పుష్కలంగా ఉన్న గ్రామం కావడంతో అందరి కన్ను తాటిపాక పంచాయతీపై ఉంది. దీంతో ఇక్కడ కొంత మంది స్వార్థపరుల కారణంగా పాలన పరంగా పంచాయతీ పాలకవర్గాన్ని ఇబ్బందులకు గురిచేస్తూ అభివృద్ధికి ఆటకం కలిగిస్తున్నారు.

ఆదాయం ఉన్నా..ఆటంకమే..!

తాటిపాక గ్రామ పంచాయతీ రాజోలు నియోజకవర్గంలోనే అత్యధిక ఆదాయం ఉన్న మేజర్ పంచాయతీ. ఈ పంచాయతీ కి పన్నుల రూపంలో 2022-23 ఆర్థిక సంవత్సరం లో రావాల్సిన సూమరు రూ.కోటి వసూలు కాకుండా పోయాయి. పంచాయతీ పరిధిలో వివిధ వ్యాపార సంస్థలు, ఇంటి పన్నులు పెంచడంతో గ్రామంలోని పలువురు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి పన్నులను కట్టకుండా నిలిపివేశారు సుమారు 4 నెలల క్రితం నుంచి దీనిపై పంచాయతీ ఉన్నతాధికారులు పలుసార్లు తాటిపాక లో విచారణ చేపట్టినప్పటకి పన్నుల నిర్ణయం పై జాప్యం జరుగుతోంది. దీంతో పంచాయతీ లో ఆదాయం లేక సిబ్బంది కి జీతాలు కూడా నిలిపివేశారు. వీటితో పాటు విద్యుత్ వీధి లైట్లు, కనీసం దోమల మందు కొట్టడానికి కూడా పంచాయతీ లో డబ్బులు లేని పరిస్థితి. .

ప్రతి దానికీఅడ్డంకి... సర్పంచ్ పై సాధింపు

తాటిపాకలో రెండేళ్ల క్రితం జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బిసి మహిళ రిజర్వేషన్ కావడంతో ప్రధాన పార్టీలు శెట్టిబలిజ సామాజిక వర్గానికిచెందిన వారిని పోటిలో నిలిపారు. టిడిపి రెబల్ అభ్యర్థి గా పోటీ చేసిన మైనారిటీ బిసి కులం (సూర్యబలిజ)కు చెందిన కోటిపల్లి రత్నమాల రెండు పార్టీల అభ్యర్థులను ఓడించారు. దీనిని జీర్ణించుకోలేని కొంత మంది వ్యక్తులు అమె సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి అమెను కులం పేరుతో దూషిస్తూ పాలనా పరంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. అయినప్పటికీ వాటిని ఎదుర్కుంటూ పంచాయతీ పాలన సాగిస్తోంది. ఇందులో భాగంగానే పంచాయతీ ఏర్పడినప్పటి నుంచి తాటిపాకలో ప్రధాన సమస్య డంపింగ్ యార్డు లేదు. దీనికి పరిష్కారం కోసం తాటిపాక సర్పంచ్ డంపింగ్ యార్డ్ నిర్మాణానికి ప్రయత్నాలు చేపట్టినా దానిని కూడా గ్రామస్థులే అడ్డుకోవడం గమనార్హం. తాటిపాకలో ఇద్దరు ముగ్గురు వ్యక్తులు బెదిరింపు ధోరణితో పంచాయతీ పాలనకు అడ్డు పడుతున్నారు.





తాటిపాక గ్రామ పంచాయతీ కార్యాయలం, గ్రామంలో చెత్తాచెదారం

పన్నులు వసూలు చేస్తేనే పాలన



సర్పంచ్‌గా భాధ్యతలు చేపట్టినాటి నుంచి కొంతమంది పంచాయతీ పాలన వ్యతిరేకులు పరిపాలన కు ఆటంకం కలిగించినా పరిపాలన సాగించాం. 2022-23 వార్షిక సంవత్సరానికి సంబంధించిన పన్నులు వసూలు కాలేదు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులు దృష్టి కి పలుమార్లు తీసుకుని వెళ్లినప్పటికి దీనిపై చర్యలు తీసుకోవడం లేదు. దీంతో పంచాయతీలో ఆదాయం లేక సిబ్బంది కి జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి. ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేసి, పన్నుల డిమాండ్ పై చర్యలు తీసుకుని పన్నుల వసూలుకు అనుమతి ఇవ్వాలి. పాలనకు సహకరించాలి.

-కోటిపల్లి రత్నమాల, సర్పంచ్ , తాటిపాక

తాటిపాక అంటే..అధికారులకు భయం

రూ.కోటి ఆదాయం ఉన్న తాటిపాక పంచాయతీలో కార్యదర్శి గా పనిచేయాలంటే అధికారులు భయపడుతున్నారు. ఏ కార్యదర్శి వచ్చి విధులు నిర్వహించాలని చూసినా ఇక్కడ కొంతమంది పంచాయతీ పాలనా వ్యతిరేకులు సంబంధిత అధికారిపై ఉన్నతాధికారుల ఫిర్యాదు చేసి విధులకు ఆటంకం కలిగిస్తున్నారు. దీంతో గ్రేడ్ వన్ పంచాయతీ లో జూనియర్ అసిస్టెంట్‌చే కార్యదర్శి గా సేవలు పొందాల్సిన పరిస్థితి ఏర్పడింది

పరిష్కారం చూపని ఉన్నతాధికారులు

సుమారు 8 నెలలుగా పంచాయతీ సిబ్బంది కి జీతాలు అందక ఇబ్బందులు పడుతున్నారని పంచాయతీ పాలకవర్గం ఉన్నతాధికారుల దష్టికి తీసుకుని వెళ్లినా ఇప్పటికీ దానిపై ఉన్నతాధికారులు పరిష్కారం చూపలేదు. పన్ను బకాయిల వసూలుపై ఉన్నతాధికారులు ర్ణయం తీసుకోకపోవడంతో వసూలు నిలిచిపోయాయి. మరో నెల గడిస్తే 2023-24 వార్షిక పన్నుల వసూలు చేయాల్సి ఉంది.



కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న గ్రామ రెవెన్యూ సహాయకులు,నాయకులు (ఫైల్ ఫొటో)

డిమాండ్లు నెరవేర్చాలని వినతి

- జిల్లాలో 700 మందికిపైగా విఆర్‌ఎలు
- ప్రభుత్వం పని వత్తిడి పెంచిందని ఆవేదన

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లాలో దాదాపు 700 మంది పైగా గ్రామ రెవెన్యూ సహాయకులుగా విధులు నిర్వహిస్తున్నారు. విఆర్‌ఎలు గ్రామంలో తిరుగుతూ భూమి శిస్తు, నీటి పన్ను వసూలుతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలుకు సహాయపడేవారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం తమపై పని వత్తిడి పెంచిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని సిఎం జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు గ్రామ రెవెన్యూ సహాయకుల డిమాండ్లు నెరవేర్చాలని ధర్నా బాట పట్టారు.

ప్రధాన డిమాండ్లు ఇవి..

విఆర్‌ఎలకు రూ.26వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 14న జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రధానంగా రూ.26వేల వేతనం ఇవ్వడంతో పాటు 65 సంవత్సరాల వయస్సు దాటిన గ్రామ సహాయకునిగా పనిచేస్తున్న వ్యక్తి మరణిస్తే అతని కుటుంబంలో ఒకరికి అతని ఉద్యోగం ఇవ్వాలన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక విఆర్‌ఎల డిఎ నిలిపివేశారన్నారు. కొత్త డిఎతో కూడుకున్న వేతనం ఇవ్వాలని అన్నారు. ప్రస్తుతం నామినీలుగా పనిచేస్తున్న వారందరినీ గ్రామ సహాయకులుగా నియమించాలని తదితర డిమాండ్లు నెరవేర్చాలని గ్రామ రెవెన్యూ సహాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం తీసుకువచ్చిన ఫేస్ యాప్ నిబంధన మినహాయించాలన్నారు. అర్హులైన విఆర్‌ఎలకు విఆర్‌ఒలుగా, అటెండర్లగా వాచ్మెన్ గా డ్రైవర్స్ గా ప్రమోషన్లు కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫేస్ యాప్ ద్వారా హాజరు నమోదు చేయాలనే పద్ధతి పెట్టిందనీ దీని వలన విఆర్‌ఎలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. విఆర్‌ఎల్లో ఎక్కువ మంది వయస్సు రీత్యా గ్రామ సచివాలయాలకు, తహశీల్దార్ కార్యాలయాలకు వచ్చి ఫేస్ యాప్ ద్వారా హాజరు నమోదు చేసే పరిస్థితి లేదనీ, దూరంగా ఆవాస గ్రామాలలో వి ఆర్‌ఎలు వుంటున్నారని వారు ఆవేదన వ్యక్తంచేశారు.

ఫేస్ యాప్ నుంచి మినహాయింపు ఇవ్వాలి



2018లో కూడా ప్రభుత్వం విఆర్‌ఎలంతా బయోమెట్రిక్ వేయాలనే నిబంధన తీసుకు వచ్చినపుడు కూడా ఆచరణలో సాధ్యం కాదనే విజ్ఞప్తి మేరకు బయోమెట్రిక్ నుంచి మినహాయింపు చేశారు. ఫేస్ యాప్ ద్వారా అటెం డెన్స్ వేయడం వలన కలిగే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని విఆర్‌ఎలకు మినహాయింపు ఇవ్వాలి.

-డి. వీరభద్రం, అధ్యక్షులు, జిల్లా విఆర్‌ఎల సంఘం

ఉద్యోగ భద్రత కల్పించాలి



విఆర్‌ఎలకు ఉద్యోగ భద్రత కరువైంది. సిఐటియు తరపున విఆర్‌ఎ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమం చేస్తున్నాం. విఆర్‌ఎల్లో ఎక్కువ మందికి సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకునేందుకు విద్యార్హత వుండదు. వయస్సు పై బడిన వారు నామినీలుగా పనిచేస్తున్నటువంటి వారు ఫేస్ యాప్ ద్వారా హాజరు నమోదు చేయడం సాధ్యం కాదు. -కె. కష్ణవేణి, సిఐటియు నాయకులు, మండపేట

బాధితురాలి గుర్తింపును బహిర్గతం చేసే చర్యలు వద్దు

ఎస్‌పి సుధీర్ కుమార్ రెడ్డి

ప్రజాశక్తి-అమలాపురం

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో బాలికపై లైంగిక వేధింపుల ఘటనకు సంబంధించి బాధితురాలి గుర్తింపును బహిర్గతం చేసే ఎలాంటి చర్యలను చేయవద్దని ఎస్‌పి సుధీర్ కుమార్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి అప్రమత్తమైన పోలీసులు తగు చర్యలు చేపట్టారని ఎస్‌పి తెలిపారు. ఈ నెల 16న సెక్షన్ 376డి ఐపిసి, 5(జి) ఆర్/డబ్ల్యూ 6, 21 పోక్సో చట్టం 2012 కింద కేసు నమోదు చేసి వెంటనే ఈ కేసులో ప్రమేయం ఉన్న నిందితులందరినీ అరెస్టు చేసి, వారిని జ్యుడీషియల్ కస్టడీకి రిమాండ్ పంపామన్నారు. బాధితురాలికి వైద్య పరీక్షలు నిర్వహించి తల్లి సంరక్షణలో ఉంచామన్నారు. క్రమపద్ధతిలో శాస్త్రీయంగా దర్యాప్తు జరుగుతుందన్నారు. ఆదివారం ఉదయం బాధితురాలి తల్లి, బాధితురాలితో కలిసి పోలీసులను ఆశ్రయించరన్నారు. చాలా మంది బాధితురాలి ఇంటికి వెళ్లి గుర్తింపును బయటపెట్టి అసౌకర్యం కలిగిస్తున్నారని అది చట్ట ప్రకారం నేరం అన్నారు. పోస్కో చట్టం 2012 ప్రకారం ప్రత్యేకంగా బాధితుని పేరు, చిరునామా, ఛాయాచిత్రం, కుటుంబ వివరాలు, పాఠశాల, పరిసరాలు లేదా బాధితుని గుర్తింపును బహిర్గతం చేయడానికి దారితీసే ఏవైనా ఇతర వివరాలతో సహా ప్రత్యక్షంగా బహిర్గతం చేస్తే వారికి 1 ఏడాది వరకు శిక్ష పడుతుంది.

కార్టూ'నిజం'



నిర్మాణం పూర్తి ఎప్పుడు? అని మాత్రం అడక్కండయ్యా..!
కావాలంటే మరోసారి శంకుస్థాపన చేస్తారు...
సారు..!!

తారకరత్నకు నివాళి

ప్రజాశక్తి-యంత్రాంగం

గుండెపోటుతో బెంగళూరు నారాయణ హృదయాలయలో చికిత్స పొందుతున్న సినీ నటుడు నందమూరి తారకరత్న శనివారం రాత్రి తుదిశ్వాస విడిచారు. ఆయన మృతికి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పలువురు ఆదివారంనివాళి అర్పించారు.

మండపేట తారకరత్న మతి బాధాకరమని ఎమ్‌ఎల్‌ఎ వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. తారకరత్న మతికి సంతాపం తెలిపారు. **రాజోలు** తారకరత్న మరణం జీరంచుకోలేకపోతున్నానని టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బోళ్ళ వెంకటరమణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. **అమలాపురం రూరల్** తారకరత్నకు నా చిత్రాంజలి అంటూ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల పాలగుమ్మి లో చిత్రలేఖన ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న పోలిశెట్టి నరసింహ చంద్రకుమార్ కలర్ పెన్సిల్స్ ఉపయోగించి తారకరత్న చిత్రం గీశారు. **ఆలమూరు** తెలుగు సినీ చరిత్రలో ఒకే రోజు 9 చిత్రాల ప్రారంభం జరుపుకుని రికార్డు సష్టించిన నందమూరి తారకరత్న ఆకస్మిక మతి తెలుగు సినీ పరిశ్రమకు తీరని లోటని కాకతీయ కమ్మ మహాజన సంఘం ప్రతినిధులు అన్నారు. ఆదివారం కొత్తూరు సెంటర్ ఎస్‌జెఆర్ కల్యాణమండపంలో తారకరత్న, మహాదాతగా పేరొందిన కీర్తిశేషులు బొబ్బా సత్యనారాయణమూర్తి చిత్రపటాలకు వారు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. పేదలకు సహాయం చేసిన దాత, పలు అభివృద్ధి కార్య కలాపాలకు చేయూత నందించిన మహోన్నత వ్యక్తిత్వం బొబ్బా సత్యనారాయణ సొంతం అని సంఘ ప్రతినిధులు కొనియాడారు. కార్యక్రమంలో కాకతీయ కమ్మ సంఘం కొత్తపేట నియోజకవర్గ గౌరవాధ్యక్షులు వంటిపల్లి పాపారావు, సంఘ అధ్యక్షులు దొడ్డపనేని త్రినాథరావు, గుమ్మిలేరు సర్పంచ్ గుణ్ణం రాంబాబు, కరుటూరి నరసింహారావు, గన్ని విష్ణు, నెక్కంటి వెంకట్రాయుడు, ఈదల నల్లబాబు తదితరులు పాల్గొన్నారు.



తారకరత్న, 'బొబ్బా' చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న దృశ్యం

ఎన్నికల కోడ్ ఉల్లంఘన

ప్రజాశక్తి - అంబాజీపేట

ఎమ్ఎల్ సి ఎన్నికల కోడ్ నోటిఫికేషన్ వెలువడటంతో జిల్లా అంతటా ఎన్నికల కోడ్ అమలు జరుగుతోంది. ఒక పక్క ఎన్నికల కోడ్ నిబంధనలు అమలు చేస్తూ ఫ్లెక్సీలు తొలగిస్తూ ఉండగా మరో పక్క నిబంధనలకు విరుద్ధంగా మండల గ్రామాల పంచాయతీల పరిధి ప్రధాన ఆర్అండ్‌బి రోడ్ల సెంటర్లలో ఎమ్ఎల్ఎ, సియం జగన్ ఫొటోలతో అంబాజీపేట ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు స్వాగతం బోర్డులు ఏర్పాటు చేస్తుండటం చర్చనీయాంశంగా మారింది. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేస్తున్న బోర్డులపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై చర్చనీయాంశంగా మారింది. అధికారపార్టీకి ఎన్నికల లోడ్ మినహాయింపా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.




గంగలకుర్రు అగ్రహారం పరిధిలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ బోర్డు

వెంకన్న ఆలయానికి వెండి బహూకరణ

ప్రజాశక్తి-అమలాపురం

హైదరాబాద్‌కు చెందిన కోఠి వేంకట సాయిశ్రీ, విశ్వనాథ్ దంపతులు అమలాపురం వెంకన్న స్వామివారికి ఒక కేజీవెండి, నిత్యాన్నదానానికి రూ.10వేల విరాళాన్ని ఆదివారం ఆలయ ఛైర్ పర్సన్ దూడల విరీతదేవికి అందించారు. దాతలకు స్వామివారి చిత్రపటాన్ని ఆమె అందజేశారు. దాతలను గౌరవిస్తే ఆలయం అభివద్ధి చెందుతుందని తద్వారా మరికొందరు దాతలు ముందుకువచ్చి మరిన్ని అభివద్ధి కార్యక్రమాలు చేప్పట్టేందుకు వీలవుతుందని విరీతదేవి అన్నారు. కార్యక్రమంలో వైసిపి యువజనవిభాగం అధ్యక్షులు దూడల ఫణి, ట్రస్ట్ బోర్డు సభ్యులు నడింపల్లి వర్మ, ముంగర ప్రసాద్, ఈఓ డి. సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.



ఛైర్‌పర్సన్‌కు వెండి అందజేస్తున్న విశ్వనాథ్ దంపతులు

'కాట్రేనికోన డిటి'కి మాతృ వియోగం

ప్రజాశక్తి -కాట్రేనికోన

కాట్రేనికోన డిప్యూటీ తహశీల్దార్ ఝాన్సీ తల్లి గెడ్డాడి సావిత్రి (65) ఆదివారం ఆకస్మికంగా మతి చెందారు. ఆమెకు ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఆమె ఆర్‌ఎంపి వైద్యురాలుగా ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించారు. తహశీల్దార్ మృత్యుంజయ రావు, నడవపల్లి సర్పంచ్ దొమ్మేటి పల్లవి వెంకట రావు, ఎంపిటిసి సభ్యులు అక్కల శ్రీధర్, డాక్టర్ కనకాల భైరవ స్వామి, పాకలపాటి సత్యమాం బిక వర్మ తదితరులు సావిత్రి మృత దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.



సావిత్రి (ఫైల్)

సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

ప్రజాశక్తి - మామిడికుదురు

ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా సచివాలయ కన్వీనర్లు, గహ సారథులు పని చేయాలని పి.గన్నవరం ఎమ్ఎల్ఎ కొండేటి చిట్టిబాబు అన్నారు. నగరం క్యాంప్ కార్యాలయంలో ఆదివారం మండల కన్వీనర్ జక్కంపూడి వాసు అధ్యక్షతన సచివాలయ కన్వీనర్లు, కార్యకర్తలకు మార్చి 18 నుంచి నిర్వహించే జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమం అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రజలకు ఏవిధమైన సమస్యలు ఉంటే అధికారులు, నాయకులు దష్టికి తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో మామిడికుదురు, పాశర్లపూడి పిఎసిఎస్ ఛైర్మన్‌లు కటకంశెట్టి ఆదిత్య, యువివి సత్యనారాయణ, తులా గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న ఎమ్ఎల్ఎ కొండేటి

'అదాని' ఆర్థిక నేరాలు బట్టబయలు

ప్రజాశక్తి-అమలాపురం

అదాని సంస్థ కొన్నేళ్లగా చేస్తున్న ఆర్థిక నేరాలని బట్టబయలు చేసిన హిండెన్ బర్గ్ నివేదికలోని విషయాలు మన ప్రజాస్వామ్యంలోని వ్యవస్థలో డొల్లతనాన్ని తేటతెల్లం చేశాయని మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి జి.రోహిత్ అన్నారు. ఇప్పటికైనా సెబీ లాంటి ప్రభుత్వ పర్యవేక్షణ సంస్థలు మేల్కొని అదాని మీద తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయన్నారు. హిండెన్ బర్గ్ నివేదిక నేపథ్యంలో మన ఆర్థిక విధానాలు - తీవ్రమవుతున్న అసమానతలు' అనే అంశంపై మానవ హక్కుల వేదిక స్థానిక కిరాణా మర్చంట్స్ హాల్లో ఆదివారం నిర్వహించిన సభలో ఆయన ప్రధాన వక్తగా ప్రసంగించారు. ఇటువంటి నేరాల వల్ల రాజ్యాంగ విలువలైన ప్రజాస్వామ్యం, ఆర్థిక సమానత్వం ఏ విధంగా దెబ్బతింటున్నాయో మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యేడిద రాజేష్ వివరించారు. మానవ హక్కుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో మానవ హక్కుల వేదిక నాయకులు ఎ.రవి, నామాడి శ్రీధర్, భాస్కర్ జోగేష్, పుష్పవల్లి, దళిత బహుజన మహిళా శక్తి నాయకురాలు కొంకి రాజామణి, పెయ్యల పరశురాముడు, పచ్చిమాల బాబ్జి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న మానవ హక్కుల వేదిక నాయకులు

'బలుసు' సేవలు మరువలేనివి

ప్రజాశక్తి -కపిలేశ్వరపురం

కపిలేశ్వరపురం గ్రామానికి చెందిన రిటైర్ ఇంజినీర్ బలుసు రామారావు గ్రామాభివృద్ధికి అందించిన సేవలు మరువలేనివని గ్రామ సర్పంచ్ సాకా శ్రీనివాస్, పువ్వల చిట్టిబాబు, నెక్కంటి సత్యనారాయణ, కమ్మ వెంకట్రావు తదితరులు పేర్కొన్నారు. కపిలేశ్వరపురం గ్రామానికి చెందిన బలుసు రామారావు ఇటీవల మతి చెందారు. ఈ సందర్భంగా ఆదివారం స్థానిక బస్టాండ్ సెంటర్లో నిర్వహించిన రామారావు సంతాప సభలో వారు మాట్లాడుతూ దేవాలయాలకు, పాఠశాలలకు, గ్రామ అభివద్ధికి ఆయన ఎనలేని సేవలు అందించి ప్రజల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. ఆయన మతి గ్రామానికి తీరని లోటన్నారు. తొలుత బలుసు రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎంఎస్‌వి.ప్రసాద్, శీలం భాస్కరరావు, మేడిశెట్టి శ్రీరామమూర్తి, పిప్పర సంపతరావు, గొల్లపల్లి శ్రీను, నేతల అన్నవరం తదితరులు పాల్గొన్నారు.



సంతాప సభలో మాట్లాడుతున్న ప్రముఖులు

'ఇఇఎంటి' పరీక్షలో అంగర విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

ఇటీవల నిర్వహించిన 2023 ఇఇఎంటి స్టేట్ లెవెల్ ఆన్లైన్ టెస్ట్ లో అంగర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టెన్త్ విద్యార్థిని యర్ర దివ్య తేజస్వి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించింది. ఎడ్యుకేషన్ ఎపిఫని సంస్థ నిర్వహించిన ఆన్లైన్ టెస్ట్ లో దివ్య తేజస్వి 59 మార్కులు సాధించి జిల్లా ప్రథమ స్థానం సాధించినట్లు ఆదివారం పాఠశాల హెచ్ఎం అంగర రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థిని పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

టిడిపి నాయకులపై కేసులు అమానుషం

ప్రజాశక్తి-మండపేట

ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా తూర్పుగోదావరి జిల్లా అనపర్తి పర్యటనలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, ఇతర టిడిపి నాయకుల పట్ల పోలీసులు ఆంక్షలు విధించి, కేసులు పెట్టడం అమానుషమని ఎమ్ఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనపర్తి దేవీచౌక్ సెంటం లో మాజీ సిఎం నారా చంద్రబాబు పర్యటనకు ముందస్తుగా అనుమతి తీసుకున్నప్పటికీ అనుమతి లేదంటూ పోలీసులు దానిని రద్దు చేసి, బలభద్రాపురం నుంచి ఏడు కిలోమీటర్ల దూరం చంద్రబాబును నడిపించడం చాలా దారుణమన్నార. ఇది చట్ట వ్యతిరేక ప్రభుత్వమిని ఈ సంఘటనను ఖండిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-మండపేట

మండపేట సబ్ డివిజన్ పరిధిలోని ఏడిద గ్రామంలో రథోత్సవం సందర్భంగా సోమవారం మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు మండపేట పట్టణం, ద్వారపూడి, ఆలమూరు సెక్షన్ల పరిధిలోని గ్రామాలు, ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందనికరించాలని విద్యుత్ శాఖ రామచంద్రపురం డివిజనల్ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ దాట్ల శ్రీధర్ వర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు.



ప్రతిభా పురస్కారాలు అందజేస్తున్న ఉత్సవ కమిటీ

విద్యార్థులకు పురస్కారాల అందజేత

ప్రజాశక్తి -ఉప్పలగుప్తం

గొల్లవిల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో 2021- 22 విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు దాతలు సమకూర్చిన ప్రతిభా పురస్కారాలను అందజేశారు. శివరాత్రి సందర్భంగా శనివారం రాత్రి గొల్లవిల్లి భీమేశ్వర ఉత్సవ కళా వేదికపై ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఆదివారపుపేట మోహిత, పాలకొల్లు సత్యపావని, ముత్యాల దర్గ,గనిశెట్టి యామిని, ఉద్దేశపు కిరణ్మయి లకు వార్షిక అన్నదాత పోలిశెట్టి భాస్కరరావు, మాజీ సర్పంచ్ అరిగెల నానాజీ, ఉత్సవ కమిటీ అందజేశారు.

నేరాలు ఘోరాలు

గుర్తు తెలీని మృతదేహాల స్వాధీనం

ప్రజాశక్తి-ఏలేశ్వరం, పిఠాపురం, రామచంద్రాపురం

మండలంలోని పెద్దనాపల్లి గ్రామ శివారు ఏలేరు కాలువలో గుర్తుతెలియని వ్యక్తి మతదేహం ఆదివారం ఆ గ్రామస్తులు గుర్తించారు. గ్రామ విఆర్‌ఒ ఫిర్యాదు మేరకు ఏలేశ్వరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సుమారు 35 సంవత్సరాలు వయస్సు కలిగి ఉండి 5 అడుగుల 5 అంగుళాలు ఎత్తు ఉన్నట్టు పోలీసులు తెలిపారు. వివరాలు తెలిసినవారు 9440904835, 9440796530 నెంబర్లలో సమాచారం ఇవ్వాలని తెలిపారు.

పాదగయలో..

పిఠాపురం పట్టణంలోని స్థానిక పాదగయ పుష్కరిణిలో ఆదివారం గుర్తు తెలీని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నట్టు సిఐ వైఆర్‌కె.శ్రీనివాసు తెలిపారు. సుమారు 45 నుంచి 50 ఏళ్ల వయసు ఉంటుందన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలిచినట్లు చెప్పారు.

రామచంద్రాపురంలో..

రామచంద్రాపురం మండలంలోని కొత్తూరు గ్రామం వద్ద చోడవరం కాలువలో సుమారు 40 సంవత్సరాలు వయస్సు గల ఒక గుర్తు తెలియని మహిళా మతదేహం లభ్యమైందని పోలీసులు తెలిపారు. ఎక్కడ నుంచో కొట్టుకొని వచ్చినట్లు గుర్తించారు. దీనిపై కేసు నమోదు చేశారు. ఎవరైనా గుర్తు తెలియని మహిళా అదశ్య మైతే వివరాలు తెలిసిన వారు రామచంద్రపురం పోలీస్ స్టేషన్ నెంబర్ 08857 242333, ఎస్ఐ రామచంద్రపురం నెంబర్ 94407 96589 తెలియజేయాలన్నారు. ఎస్ ఐ సురేష్ బాబు దర్యాప్తు చేస్తున్నారు.

వివాహిత ఆత్మహత్య

ప్రజాశక్తి - సీతానగరం

అప్పుల నేపథ్యంలో భార్యభర్తల మధ్య చోటు చేసుకున్న వివాదం భార్య ఆత్మహత్యకు దారి తీసింది. సింగవరం దుర్గమ్మ కాలనీలో వెంకటేశ్వం రావు, అనంతలక్ష్మి దంపతులు నివసిస్తున్నారు. కుటుంబ అవసరాల నిమిత్తం వెంకటేశ్వరరావు అప్పులు చేశాడు. ఈ నేపథ్యంలో వారికి తరచూ వివాదాలు జరిగేవి. దీంతో అనంతలక్ష్మి మనస్తాపానికి గురైంది. శనివారం వెంకటేశ్వరరావు బయటకు వెళ్లిన సమయంలో అనంతలక్ష్మి(30) గోదావరి నదిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్ఐ శుభశేఖర్ సిబ్బందితో పురుషోత్తపట్నంలో సంఘటనా స్థలానికి చేరుకుని మతదేహాన్ని వెలికితీశారు.

దాడి కేసులో నలుగురిపై కేసు

ప్రజాశక్తి - సీతానగరం

ఉండేశ్వరపురంలో భూ సరిహద్దు తగాదాల నేపథ్యంలో దాడికి యత్నించిన నలుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. మంచాల వెంకటేశ్వరరావు కుటుంబానికి దొంగర వీరబాబు కుటుంబానికి గతంలో భూ సరిహద్దు తగాదాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో వెంకటేశ్వరరావు అమ్మమ్మ నాగోతు బుల్లెమ్మాయిపై దొంగర వీరబాబు, దొంగర సాయి, దొంగర నాగు, దొంగర శ్రీదేవి కర్రతో దాడి చేశారు. అంతేకాక కత్తితో బెదిరించారు. ఆమెకు తలపై గాయమైంది. ఇదే సమయంలో కర్రలతో ఇరు గ్రూపుల వారు దాడి చేసుకున్నారు. ఈ దాడిలో దొంగర వీరబాబు, నాగులకు కూడా గాయాలు అయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

రోడ్డు ప్రమాదంలో వాలంటీర్ మృతి

ప్రజాశక్తి-కోటనందూరు/కరప

బిళ్లనందూరు గ్రామానికి చెందిన గ్రామ వాలంటీర్ మాదిరెడ్డి చిన్న శ్రీను ఆదివారం రోడ్డు ప్రమాదంలో మతి చెందాడు. పచ్చ కామెర్ల మందు కోసం రామచంద్రపురం బైకు మీద బయలుదేరగా తిరిగి ప్రయాణమై వస్తుండగా కరప మండలము వేములవాడ గ్రామ సమీపంలో బస్సు బైకు ఢీకొన్న ఘటంలో శ్రీను మతి చెందాడు. బాధిత కుటుంబాన్ని స్థానిక మండల పరిషత్ అధ్యక్షుడు ఎల్.శ్రీనువాస్, స్థానిక సర్పంచ్ బొచ్చ సత్తిబాబు పరామర్శించారు.

వేర్వేరు ఘటనల్లో ఇద్దరు మరణం

ప్రజాశక్తి-తాళ్లపూడి

తాళ్లపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో శని, ఆదివారాల్లో జరిగిన రెండు వేరు వేరు సంఘటనలో ఇద్దరు మతి చెందినట్లు ఎస్ఐ కెవి.రమణ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు ప్రకారం జిల్లా కేంద్రమైన రాజమహేంద్రి చెందిన ఆరుగురు వ్యక్తులు ఆదివారం సరదాగా తాళ్లపూడి మండలంలోని వేగేశ్వరపురం గ్రామానికి వచ్చి ఎత్తి పోతల పథకం పంపు హౌస్ వద్ద కాలవలో స్నానం చేశారు. వీరిలో శ్రీను(30) మద్యం మత్తులో స్నానం చేస్తుండగా మునిగిపోయాడు. అతనిని108లో తాళ్లపూడి ఆసుపత్రి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు.

ఆరుగొలను గ్రామానికి చెందిన ఎసి మెకానిక్ అడ్డగర్ల సురేష్ కుమార్ శనివారం రాత్రి తాళ్లపూడి గ్రామానికి వచ్చి శనివారం రాత్రి తిరిగి వెళు తుండగా బల్లిపాడు శివారు చిడిపి వద్ద కొవ్వూరు నుంచి తాళ్లపూడి వస్తున్న కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందాడని తాళ్లపూడి ఎస్ఐ తెలిపారు. మతిని తండ్రి సూర్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



ఆధారాలు సేకరిస్తున్న క్లూస్ టీమ్

దుస్తుల షాపులో రూ.1.44 లక్షల అపహరణ

ప్రజాశక్తి-రామచంద్రపురం

ద్రాక్షారామ మెయిన్ రోడ్డు లో గల సత్య సారీ మందిర్ లో శనివారం రాత్రి దొంగలు పడి నగదు దొంగిలించారు. దీనిపై షాప్ యజమాని బెతా శివ ప్రసాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.మెయిన్ రోడ్డు లోని తమ షాప్ షట్టర్ లు పగుల గొట్టి దొంగలు వారం రోజులుగా ఉన్న అమ్మకం సొమ్ము రూ. 1 లక్షా 44 వేలు దొంగిలించినట్లు ఫిర్యాదు లో పేర్కొన్నారు. ఈ మేరకు ద్రాక్షారామ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ జ్యోతి బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. క్లూస్ టీమ్ సభ్యులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. నేరస్తుల వేలిముద్రలు సేకరించారు.

పకడ్బందీగా ప్రాక్టికల్ పరీక్షలు

ఆర్ఐఒ ఎస్‌విఎస్.నరసింహం





ఇంటర్మీడియెట్ ప్రాక్టికల్స్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించనున్నామని ఆర్ఐఒ ఎస్ఎస్‌విఎల్ నరసింహం తెలిపారు. నేటి నుంచి ఒకేషనల్ విద్యార్థులకు, 26 నుంచి మార్చి 7 వరకూ జనరల్ విద్యార్థులకు దశలవారీగా ప్రాక్టికల్స్ పరీక్షలు జిల్లాలో జరుగనున్నాయి. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా మూడు దశలుగా నిర్వహించబోయే ఈ పరీక్షలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఈ సందర్భంగా ప్రజాశక్తి ఇంటర్మీడియెట్ విద్యాశాఖ అధికారిని (ఆర్ఐఒ) పలకరించింది. ఆయన వెల్లడించిన వివరాలు మాటల్లోనే...

ఉమ్మడి జిల్లాలో ఇంటర్మీడియెట్ విద్యార్థులు ఎంత మంది ఉన్నారు.?

ఉమ్మడి జిల్లాలో ప్రభుత్వ, ఎయిడెడ్ కళాశాలలు 161, ప్రైవేటు జూనియర్ కళాశాలలు 307 మొత్తం కలిపి 468 ఉన్నాయి. ఆ కాలేజీలలో 1,01535 మంది విద్యార్థులు ఇంటర్మీడియెట్ విద్యను అభ్యసిస్తున్నారు. మొదటి సంవత్సరం విద్యార్థులు 47,442 మంది కాగా, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 52,993 మంది ఉన్నారు. ఒకేషనల్ మొదటి సంవత్సరం విద్యార్థులు 5,079, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 5121మంది మొత్తం కలిపి 10,200 మంది ఒకేషనల్ విద్యార్థులు ఉన్నారు. మొదటి, ద్వితీయ సంవత్సరం విద్యార్థులతో పాటు, ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పరీక్షల నిర్వహణపై అవగాహన కల్పించాము. పరీక్షల నిర్వహణకు అధ్యాపకులను సంసిద్ధం చేశాము.

పరీక్షలు ఎప్పటి నుంచి ఎప్పటి వరకూ జరుగనున్నాయి.?

ఒకేషనల్ విద్యార్థులకు నేటి నుంచి ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. జనరల్ విద్యార్థులకు ఈ నెల 26నుంచి మార్చి 7వ తేదీ వరకూ పరీక్షలను నిర్వహించనున్నాము. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ, మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకూ పరీక్షలు జరుగనున్నాయి. ఐదు రోజుల చొప్పున మూడు స్పెల్స్‌గా ఈ పరీక్షల నిర్వహణ చేపడుతున్నాం. జనరల్ విద్యార్థులకు 226 సెంటర్లను ఎంపిక చేశాము. పరీక్ష కేంద్రాల్లో అన్ని వసతలు ఉండేలా చర్యలు చేపడుతున్నాము.

పరీక్షలు ఏ విధానంలో ఉంటాయి. ఎన్ని సెంటర్లు..?

ప్రాక్టికల్స్ నాన్ జంబ్లింగ్ విధానంలో జరుగనున్నాయి. అధ్యాపకులు మాత్రం జంబ్లింగ్ విధానంలో హాజరు కానున్నారు. ఒక కళాశాలలో ఎగ్జామినర్‌గా విధులు నిర్వహించిన వారికి రెండో రోజు ఏ కళాశాలకు వెళ్లాలనేది గంట ముందు మాత్రమే తెలియజేస్తాము. ఒకేషనల్ పరీక్షలకు 28 సెంటర్లను ఎంపిక చేశాము. తూర్పు గోదావరిలో 1, కోనసీమలో 22, కాకినాడలో 3, అల్లూరి సీతారామరాజు జిల్లాలో 2 పరీక్షా కేంద్రాలను ఎంపిక చేశాము. ఒకేషనల్ విద్యార్థులు 10,200 మంది హాజరుకానున్నారు.

పర్యవేక్షణకు ఎటువంటి జాగ్రత్తలు తీసుకున్నారు.?

పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ లాగిన్‌లో ప్రాక్టికల్ పరీక్షల ప్రశ్న పత్రాన్ని ఆన్‌లైన్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవాల్సి ఉంటుంది. పరీక్ష నిర్వహించే అరగంట ముందు మాత్రమే పాస్‌వర్డ్‌ద్వారా సైట్ ఓపెన్ చేసి ప్రశ్న పత్రం ప్రింట్ తీసే అవకాశం లభిస్తుంది. దీని జిరాక్స్‌లను విద్యార్థులకు అందజేస్తాము. విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు చేపడుతున్నాం. సిసి కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహిస్తున్నాం.

విద్యార్థులకు మీరు ఇచ్చే సూచనలు ఏమిటి..?

ఇంటర్మీడియెట్ విద్యలో ప్రాక్టికల్స్ పరీక్షలు కీలకమైనవి. పరీక్షల నిర్వహణపై కళాశాలల వారీగా అవగాహన కల్పించాం. పరీక్షా కేంద్రాల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకున్నాము. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా సమర్థవంతంగా ప్రాక్టికల్స్ పరీక్షలు రాయాలి. ఉత్తమ ఫలితాలు సాధిస్తారని ఆకాంక్షిస్తున్నాము.

:: ప్రజాశక్తి-రాజమహేంద్రవరం ప్రతినిధి ::

డాక్టర్ అడ్డాలకు జాతీయ పురస్కారం

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

కాకినాడకు చెందిన దంత వైద్యులు డాక్టర్ అడ్డాల సత్యనారాయణ జాతీయస్థాయి ఉత్తమ పురస్కారం అందుకున్నారు. గ్రామీణ ప్రజలకు అందించిన సేవలకుగాను ఆయనకు రెండు జాతీయ పురస్కారాలు అందించారు. ఈ సంధర్భంగా రాష్ట్ర ఐడిఎ ప్రధాన కార్యదర్శి డాక్టర్ అజయ్ బెనర్జీ మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా డాక్టర్ అడ్డాల చేసిన సేవలకు నేడు జాతీయ స్థాయిలో తగిన గుర్తింపు లభించటం ఆనందంగా ఉందన్నారు. డాక్టర్ అడ్డాలకు సమాజం పట్ల ఉన్న భాద్యత అభినందనీయమని అన్నారు. అనంతరం డాక్టర్ అడ్డాల మాట్లాడుతూ ఈ పురస్కారాలు అందుకోవటం సంతోషంగా ఉందన్నారు. తనకు అనునిత్యం తోడుగా నిలిచిన తన కుటుంబ సభ్యులకు, రాష్ట్ర కాకినాడ ఐడిఎ సభ్యులకు ప్రజలకు ఉణపడి ఒటానన్నారు. భవిష్యత్‌లో సేవా కార్యక్రమాలు ఇలాగే కొనసాగస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గోరంట్ల సతీష్, డాక్టర్ సిరాజ్, డాక్టర్ పద్మావతి, డాక్టర్ వివి.రావు, డాక్టర్ రఘురామ్, డాక్టర్ కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

గోపాలకృష్ణ గోఖలేకు ఘన నివాళి

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

భారతదేశం నుంచి ఆంగ్లేయులను తరిమికొట్టాలని ఎన్నో ఉద్యమాలు నిర్వహించిన గోపాలకష్ణ గోఖలే గొప్ప స్వాతంత్ర సమరయోధుడని విశ్రాంత తహశీల్దారు రేలంగి బాపిరాజు పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌లో బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం గోపాలకష్ణ గోఖలే 108వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. మహాత్మా గాంధీ, మహమ్మద్ అలీ జిన్నాకు గోపాలకష్ణ గోఖలే రాజకీయ గురువన్నారు. జాతీయ భావాన్ని పెంపొందించడానికి ఆయన విశేష కషి చేశారని అన్నారు. అణగారిన వర్గాల కోసం 'సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ'ని స్థాపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.రత్నప్రసాద్, డాక్టర్ కుమార్ యాదవ్, బి.సత్యనారాయణ రాజు, రాజా పాల్గొన్నారు.

అందరూ వైద్య పరీక్షలు చేయించుకోవాలి

ప్రజాశక్తి-కాకినాడ



వైద్య శిబిరంలో పాల్గొన్న ప్రజలు

ప్రతి ఒక్కరూ వైద్య పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని కుడా ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి, వైసిపి సిటీ అధ్యక్షురాలు సుంకర శివప్రసన్న, మాజీ కార్పొరేటర్ జెడి పవన్ కుమార్ తెలిపారు. వైద్య సేవలందించాలనే లక్ష్యంతో ఆదివారం 43 డివిజన్ మాజీ కార్పొరేటర్ జెడి పవన్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని కుడా ఛైర్మన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి, వైసిపి సిటీ అధ్యక్షురాలు సుంకర శివప్రసన్న, మాజీ కార్పొరేటర్ జెడి.పవన్‌కుమార్ ప్రారంభించారు. తొలుత డాక్టర్ అంబటి శ్రీప్రదీప్తికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల కోసం ప్రత్యేకంగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో జెడి.పవన్ ఎంతగానో కషి చేస్తున్నారని, మహిళలకు వివిధ సమస్యలకు సంబంధించిన వైద్య పరీక్షలను నిర్వహించి వారికి ఉచితంగా మందులు ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నమ్మి సత్యవాణి, గుత్తుల వీర వేణి, ఖమ్మం గణేష్, గణేష్ యూత్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎను దూషించిన ఘటనపై ఫిర్యాదు

ప్రజాశక్తి - తాళ్లరేవు



స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న వైసిపి నాయకులు

ముమ్మిడివరం ఎంఎల్‌ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్‌పై సోషల్ మీడియా ద్వారా అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని వైసిపి నాయకులు కోరంగి పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఫిర్యాదు చేశారు. ఎంఎల్‌ఎను అసభ్య పదజాలంతో దూషించి, సామాజిక వర్గాల మధ్య చిచ్చు రేపే విధంగా వ్యవహరిస్తూ సోషల్ మీడియాలో వీడియోలు పెట్టిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కాదా గోవింద్ కుమార్, సర్పంచ్‌లు రెడ్డిబాబు, వెంటపల్లి నూకరాజు, పెయ్యల మంగేష్, పినపోతు కామేశ్వరావు, రేవు మల్లేశ్వరి, వ్యవసాయ వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ కొటికలపూడి చంద్రశేఖర్, ఎంపిటిసి రేకాడి నరసింహమూర్తి, పోతుల రత్నకుమారి, నాయకులు కొపనాతి నాగరాజు, అంకాడి అంజిబాబు, పెసింగి దాసు, బొంతుమోహన్, నల్లి శ్రీను, అద్దంకి లక్ష్మీనారాయణ, నీలపాల శ్రీను, మట్టపర్తి శ్రీనివాస్, పోతాబత్తుల నూకరాజు, మల్లాడి శ్రీను, తనుకు సత్యనారాయణ, దడాల పండు, రొక్కం లోవరాజు, అరదాడి అన్నవరం పాల్గొన్నారు.

చివరి దశకు ఆలిండియా హాకీ లీగ్ పోటీలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్



మ్యాచ్‌లో తలపడుతున్న క్రీడాకారిణులు

కాకినాడలో ఆలిండియా సీనియర్ మహిళల హాకీ ఛాంపియన్‌షిప్ పోటీల లీగ్ మ్యాచ్‌లు చివరి దశకు చేరుకున్నాయి. ఆదివారం నాలుగు మ్యాచ్‌లు నిర్వహించారు. ఒడిషా- రాజస్థాన్ టీముల మధ్య మ్యాచ్ ఏకపక్షంగా జరిగింది. రాజస్థాన్ టీం ఒడిస్సా టీమ్‌కు 15 గోల్స్ సమర్పించుకుంది. మ్యాచ్ చివరివరకు రాజస్థాన్ తమ అధిపత్యాన్ని కనబరిచింది.

కర్ణాటక చండీగర్ మధ్య జరిగిన మ్యాచ్ నువ్వా నేనా అన్నట్టుగా సాగింది. రెండు టీములు గోల్స్ వేసి పైచే సాధించేందుకు చూసినా ప్లేయర్స్ ఒక్కరికి కూడా అవకాశం ఇవ్వలేదు. 2-1 తో కర్ణాటక విజయం సాధించింది. ఉత్తరాఖండ్- చత్తీస్‌ఘడ్ మ్యాచ్ ఏకపక్షంగా సాగింది. నాలుగు గోల్స్‌తో చత్తీస్‌ఘడ్ విజయం సాధించింది.

బీహార్, అస్సాం మ్యాచ్ రసవత్తంగా మారింది. బీహార్ అస్సాంపై పైచేయి సాధిస్తూ వరుసగా 2 గోల్స్ సాధించింది.

కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సెక్యూరిటీ గార్డులకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు తాటిపాక మధు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో సెక్యూరిటీ గార్డ్స్ వర్కర్ల యూనియన్ సమావేశం యూనియన్ అధ్యక్షులు ఎం.ప్రసాద్‌రావు అధ్యక్షతన నిర్వహించారు. మధు హాజరై మాట్లాడారు. జిజిహెచ్‌లో సెక్యూరిటీ గార్డులకు మూడు నెలలుగా జీతాలు ఇవ్వట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సెక్యూరిటీ గార్డులకు నెలకు వేతనం రూ.18వేలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. యూనిఫామ్స్ నిధులు మంజూరు చేయాలన్నారు. సమస్యలను వారం రోజుల్లో పరిష్కరించుకుంటే మార్చి మొదటి వారం నుంచి ఆందోళనకు దిగుతామనిహెచ్చరించారు. సమావేశంలో ఎఐటియుసి జిల్లా నాయకులు వి.కొండలరావు, నగర నాయకులు ఎంఎస్.రాజు, ఎఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు చింతలపూడి సునీల్, గౌరవ సలహాదారు కుమార్, కార్యదర్శి జి.విజయలక్ష్మి యూనియన్ నాయకులు సూరిబాబు, మోహన్ పాల్గొన్నారు.

నాగేంద్రబాబుకు న్యాయం చేయాలని డిమాండ్

ప్రజాశక్తి-గోపాలపురం

పలువురు పాత్రికేయుల వేధింపుల కారణంగా ఆత్మహత్యాయత్నం చేసిన జర్నలిస్టు నాగేంద్రబాబుకు న్యాయం చేయాలని దళిత సంఘాలు డిమాండ్ చేశాయి. ఆదివారం గోపాలపురంలో జరిగిన విలేకరుల సమావేశంలో దళిత సంఘాల నాయకులు మాట్లాడారు. ఒక ప్రయివేటు ఛానల్‌లో పనిచేస్తున్న నాగేంద్రబాబును ఇతర ఎలక్ట్రాన్ మీడియా రిపోర్టర్లు వేధించడంతో మనస్తాపానికి గురై శనివారం గోదావరిలో దూకి ఆత్మహత్యానికి పాల్పడ్డారు. ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేసే కొందరు అగ్రవర్ణాల పాత్రికేయులు దళిత పాత్రికేయులపై వివక్ష చూపుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. సంస్థల యాజమాన్యాలకు తప్పుడు సమాచారాన్ని ఇస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నరన్నారు. నాగేంద్రబాబు ప్రస్తుతం కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడన్నారు. తనకు న్యాయం చేయాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి రెండు రోజులైనా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. నాగేంద్రబాబును వేధించిన వారిపై అట్రాసిటీ కేసు పెట్ట చర్యలు తీసుకోవాలని, లేకుంటే దళిత సంఘాల ఆధ్వర్యంలో పోరాటానికి దిగుతామన్నారు. సమావేశంలో గెల్లా శ్రీనుబాబు, పత్తిపాటి రాంబాబు, తలారి చందు, తానేటి వీరరాఘవులు, చాపల రవి, డి.శాంతరమేష్,ప్రత్తిపాటి సుందరం తదితరులు ఉన్నారు.

భాస్కరరావు సేవలు ఆదర్శనీయం

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం



భాస్కరరావు దంపతులకు సత్కారం

యాభై ఏళ్లుగా శివరాత్రి రోజున వేలాదిమందికి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తూ వస్తున్న భాస్కరరావు సేవలు ఆదర్శనీయమని పెద్దాపురం ఎమ్ఎల్ఎ నిమ్మకాయ చినరాజప్ప అన్నారు. ఉప్పలగుప్తంకు చెందిన పోలిశెట్టి భాస్కరరావు ప్రతి ఏటా శివరాత్రి రోజున గొల్లవిల్లి భీమేశ్వర స్వామి ఆలయంలో వేలాదిమందికి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తూ వార్షిక అన్నదాతగా పేరొందారు. భాస్కరరావు అన్నదాన కార్యక్రమం చేపట్టి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా గొల్లవిల్లి భీమేశ్వర ఉత్సవ కమిటీ, గ్రామస్తులు శివరాత్రి సందర్భంగా భీమేశ్వర ఆడిటోరియంలో శనివారం రాత్రి భాస్కరరావు, శాంతకుమారి దంపతులను ఎమ్ఎల్ఎ చినరాజప్ప, ఉత్సవ కమిటీ,గ్రామస్తులు దుశ్శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్ఎల్ఎ చిల్లా జగదీశ్వరి, సమనస సర్పంచ్ పరమట శ్యామ్ కుమార్, నాయకులు నిమ్మకాయల జగ్గయ్య నాయుడు, చిల్లా పురుషోత్తం, లింగోలు పెద్దకాపు, పెయ్యల దుర్గారావు, ఉత్సవ కమిటీ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పలువురి సాయం

ప్రజాశక్తి - ఆలమూరు

అగ్ని ప్రమాదానికి గురై రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న మడికికి చెందిన జాస్తి ఇందిరకు ఆదివారం పలువురు ఆర్థిక సాయం అందజేశారు. కొత్తపేట కాకతీయ కమ్మ మహాజన సంఘం రూ.20 వేలు, పారిశ్రామిక వేత్త మురళీకృష్ణ సంస్థల అధినేత వంటిపల్లి పాపారావు రూ. 20 వేలు, టిడిపి నేత ఈదల సత్తిబాబు రూ.10 వేలు, గుమ్మిలేరు సర్పంచ్ గుణ్ణం రాంబాబు రూ. 5 వేలు సాయాన్ని రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆ కుటుంబానికి అండదండగా ఉంటామని భరోసానిచ్చారు.

మద్యం తరలిస్తున్న ఇద్దరు అరెస్ట్

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

మోటారు వాహనాలపై వేర్వేరు ప్రాంతాలకు చెందిన ఇద్దరు వ్యక్తులు అక్రమంగా మద్యం బాటిల్స్ తరలిస్తుండగా పోలీసులు వారిని ఆదివారం అరెస్ట్ చేశారు. కోరుమిల్లి ఏటిగట్టు సమీపంలో తనిఖీ నిర్వహిస్తుండగా రావులపాలెం చెందిన నిందితుడు కె వీర వెంకట సుబ్బారెడ్డి నుంచి 8 విస్కీ, 87 బీర్ బాటిల్స్ ను, భీమవరం జిల్లా అత్తిలి మండలానికి చెందిన కె పద్మారావు నుంచి 128 మద్యం బాటిల్స్‌ను, రెండు మోటార్ వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు, అమలాపురం టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ వీరబాబు తెలిపారు. రెండు ఘటనలపై కేసు నమోదుకు ఆలమూరు ఎక్సైజ్ పోలీసులకు నివేదించినట్లు ఇన్స్పెక్టర్ వీరబాబు తెలిపారు.